# ఎన్నికల వేళ సైనికుల్లా పనిచేయాలి




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ, చిత్రంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, నాయకులు

- జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ ఎల్ రమణ
- ముఖ్య నాయకులతో సమావేశం

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 28 : బీఆ రఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి జగిత్యాల ఎమ్మెల్యేగా డా. సంజ య్‌కుమార్‌ను రెండోసారి గెలిపించాలని జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ బీఆర్‌ఎస్ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జగి త్యాల పట్టణ బూత్, వార్డు స్థాయి కన్వీ నర్, కో కన్వీనర్, ముఖ్య నాయకులతో ఎమ్మెల్సీ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ శని వారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ క్యాడర్ నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తూ తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ఓటర్లు, ప్రజలకు వివరించాలన్నారు. ఎన్ని కలు పూర్తయ్యే వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త కదనరంగంలో కదలాడే సైని కుల్లా పనిచేయాలన్నారు. మూడోసారి అధి కారంలోకి రావడమే లక్ష్యంగా సాగుతున్న ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజ య్‌కుమార్‌ను రెండో సారి ఎమ్మెల్యేగా గెలి పించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా అంది వ్వాలన్నారు. చిన్నాపెద్దా తేడా లేకుండా నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ సమన్వయం చేసుకుంటూ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. చంద్రశేఖర్‌గౌడ్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణా ధ్యక్షుడు గట్టు సతీశ్, కౌన్సిలర్లు, నాయ కులు, బూత్, వార్డు కన్వీనర్లు ఉన్నారు.

## పాఠశాల క్రీడలు ప్రారంభం



చెస్ ఆడుతున్న క్రీడాకారులు

జగిత్యాల, అక్టోబర్ 28 : జిల్లా కేంద్రంలోని వివేకా నంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పాఠశాలల అండర్–14, అండర్–17 బాల, బాలికల త్రోబాల్, చెస్, క్యారమ్, ఫుట్‌బాల్, ఎంపిక పోటీలను నిర్వహిం చారు. అండర్–14, అండర్–17 బాలుర విభాగంలో 153 మంది, బాలికల విభాగంలో 105 మంది పాల్గొ న్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీరాంనాయక్ తెలి పారు. ఇక్కడ పెటా అధ్యక్షుడు పీ విశ్వప్రసాద్, కార్య దర్శి అశోక్, పీడీలు, పీఈటీలు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, రవి, అజయ్, సాగర్, కోటేశ్వర్‌రావు, వేణు, దయాకర్, మల్లీశ్వరి, వెంకటలక్ష్మి, జమున పాల్గొన్నారు.

## దుస్తుల పట్టివేత

సారంగాపూర్, అక్టోబర్ 28: లక్ష్మీదేవిపల్లి గ్రామా నికి చెందిన వాసం ధర్మరాజు శనివారం ఆటోలో ఎలాంటి ఆధారాలు, పత్రాలు లేకుండా దుస్తులు తీసు కెళ్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌ఐ తిరుపతి తెలిపారు. పట్టుబడిన చీరలు, బట్టల విలువ రూ. 20,790 ఉంటుందన్నారు. పట్టుబడిన చీరలు, బట్టలను జిల్లా గ్రీవెన్స్‌సెల్‌కు అప్పగించినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి రిమాండ్

సారంగాపూర్, అక్టోబర్ 28: బీర్‌పూర్ మండలం నర్సింహులపల్లికి చెందిన నారపాక నాగరాజు ఇటీవల బతుకమ్మ వేడుకల్లో ఏఎస్‌ఐ రవీందర్ పై దురుసుగా ప్రవర్తించాడు. ఈ మేరకు శనివారం నాగరాజును రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ గౌతమ్ పేర్కొన్నారు.

## కొండగట్టు లాడ్జిల్లో పోలీసుల సోదాలు

మల్యాల,అక్టోబర్ 28: ముత్యంపేటకు అనుబం ధంగా ఉన్న కొండగట్టు దిగువన ప్రైవేట్ వసతి గదులు, లాడ్జిల్లో మల్యాల పోలీసులు సోదాలు నిర్వ హించినట్లు సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముందస్తుగా అద్దె గదుల్లో కిరాయి కుంటున్న వారి వివరాలను సేకరించడంతో పాటు, అనుమానాస్పదంగా ఉన్న వారి వివరాలను సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్యాల ఎస్‌ ఐలు తీగల అశోక్, కందుకూరు కుమారస్వామి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై అభిమానంతో..

- ప్రచార రథాన్ని రూపొందించిన కౌన్సిలర్
- ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 28 : జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఓ కౌన్సిలర్ సొంత ఖర్చులతో ప్రచార రథాన్ని సిద్ధం చేశాడు. కౌన్సిలర్ అవారి శివకేసరి బాబు, బీఆర్‌ఎస్ నాయ కుడు అవారి చందు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌పై అభిమా నంతో ఎన్నికల ప్రచారాన్ని రూపొందించారు. ఆ ప్రచార రథాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు.



ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, పక్కన కౌన్సిలర్ శివకేసరి బాబు, నాయకులు

### ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డుకు చెందిన వావిలాల రాములు అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కు మార్ శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ మల్లవ్వ–తిరుమల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు కత్తురోజు గిరి, అవారి గంగాధర్, పూర్ణ, మల్లేశం, దుర్గయ్య, ఎల్లయ్య, కృష్ణారావు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి బీసీ బంధు, దళితబంధు



ప్రచారంలో భాగంగా వార్డులో ఓ ఇంటి వద్ద పాపను ఎత్తుకున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్
- లింగంపేటలో ఇంటింటి ప్రచారం

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 28 : అర్హులైన ప్రతి ఒక్కరికీ దళిత, బీసీ బంధు అందచేస్తామని ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల మున్సిపల్ 10వ వార్డు పరిధిలోని లింగంపేటలో శనివారం సాయంత్రం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి మొదటి సారి గెలిపించినట్లే రెండో సారి భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. రైతులు తమ పంట ఉత్పత్తులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకునేందుకు బీట్ బజార్‌లో సమీకృత మార్కెట్ నిర్మించామ న్నారు. అదేవిధంగా చల్‌గల్ మార్కె ట్‌ను సైతం అభివృద్ధి చేశామన్నారు.

## హరిత గణాంక సూచిలో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 28 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పర్యావరణ అంశాల్లో అత్యున్నత ప్రతిభ చూపగా శనివారం వారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపకులు అభినందించారు. వీరికి ఉన్నత విద్యా కమిషనర్ ప్రశంసాపత్రాలతో పాటు గోల్డ్ మెడల్స్‌ను ప్రదానం చేశారు. అనంతరం గ్రీన్ ఆడిట్ సెల్ కన్వీనర్ అసోసియేట్ ప్రొఫెసర్ జ్యోతిలక్ష్మి, గ్రీన్ ఆడిట్ సెల్ సభ్యులు మానస, డాక్టర్ పడాల తిరుపతిని అభినందిం చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మసూర్ సుల్తానా, జంతు శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ కిర ణ్మయి, ఐక్యూ ఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ హరి జ్యోతికౌర్, స్టాఫ్‌క్లబ్ సెక్ర టరీ డాక్టర్ సత్యప్రకాశ్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల మూసివేత

సారంగాపూర్, అక్టోబర్28: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆలయాలను శనివారం చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. పెంబట్ల శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం, బీర్‌పూర్ శ్రీలక్ష్మీనరసిం హస్వామి ఆలయాలతో పాటు ఆయా గ్రామాల్లోని ఆలయాలను మధ్యాహ్నం నుంచే మూసివేశారు. ఆదివారం ఉదయం ఆలయ సంప్రో క్షణ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాలకు అనుమతి ఇస్తామని అర్చకులు పేర్కొన్నారు.

## శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

జగిత్యాల టౌన్, అక్టోబర్ 28 : పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరి శోధనా స్థానం దత్తత గ్రామమైన రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో సాగు చేస్తున్న జొన్న, రాగుల పంటల్లో రైతులకు పొలాస శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శన చేశారు. అంతర్జాతీయ చిరుధాన్యాల దినో త్సవాన్ని పురస్కరించుకొని దత్తత గ్రామంలో జొన్నలు, రాగులు, సజ్జల విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలకనాన లాభదాయకమైన చిరు ధాన్యాలను సాగు చేస్తే అధిక దిగుబడులను పొందవచ్చన్నారు. అనం తరం చిరు ధాన్యాల సాగు మెళకువలు, మార్కెటింగ్ అవకాశాల గురించి వివరించారు. ఇక్కడ శాస్త్రవేత్తలు డాక్టర్ రజినీదేవి, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

రాయికల్, అక్టోబర్ 28 : అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలని తహసీల్దార్ ఖయ్యూం ఆదేశించారు. మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో శనివారం సమీక్షాసమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, ఎంఈవో గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం స్వాధీనం

రాయికల్, అక్టోబర్ 28 : మూటపల్లి, కొత్తపేట గ్రామాల్లో మద్యం దుకాణాలపై ఎక్సైజ్ సీఐ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వ హించి ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. వీరి నుంచి 29.9 లీటర్ల బీర్లు, 5.58 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొన్నారు. వీటి విలువ రూ. 13,614 ఉంటుందన్నారు. ఇక్కడ ఎక్సైజ్ ఎస్‌ఐలు మేఘమాల, సరిత, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 28: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో ఈ నెల 30న సాయంత్రం జగిత్యాల జిల్లా సబ్ జూని యర్ బాస్కెట్ బాల్ బాల, బాలికల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గంగాధర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ తీసుకుని రావాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులు 4,5 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటార న్నారు. నవంబర్ ఒకటిన మహిళ, పురుషుల రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు సికిందరాబాద్ వైఎంసీఏలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## పోలీసులకు వ్యాసరచన పోటీలు



పోటీలను పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 28 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా శనివారం జిల్లాలోని పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు తెలిపారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్‌ఐ స్థాయి అధికారి వరకు పోలీసుల పని–జీవిత సమతుల్యత, ఎస్‌ఐ నుంచి ఆపై ర్యాంకు అధికారులకు సమాజంలో లింగ సమానత్వాన్ని కాపాడడంలో పోలీసుల పాత్ర అనే అంశంపై శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ పోటీలు నిర్వహించామని చెప్పారు. పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి జాతీయ సమైక్యతా దినోత్సవం రోజైన అక్టోబర్ 31న బహుమ తులు అందచేస్తామన్నారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారు రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు అర్హత సాధిస్తారని చెప్పారు.